ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
ఆదివారం | 26 అక్టోబరు , 2025 | పేజీలు : 06

# వ్యభిచార గృహంపై దాడులు

## నిర్వహకురాలు, విటుడిపై కేసు నమోదు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నమ్మదగిన సమాచారము మేరకు పట్టణంలోని బిటిఎస్,దుర్గ కాలనీ వ్యబిచార గృహంపై దాడి చేసే నిర్వహకురాలి పై విటుడిపై కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ సిఐ ఏ. రాజా శేఖర్ రెడ్డి తెలిపారు. బిటిఎస్, దుర్గా కాలనీ లో గల వ్యభిచార గృహ నిర్వాహ కురాలు అల్లాడి రమ్య కృష్ణ పింకీ కిరాయికి ఉంటున్న ఇంటి పై దాడి జరిపి సోదా చేయగా, సదరు పింకీ ఒక విటుడితో పాటు,కండోమ్ ప్యాకెట్స్, కాలీ బీరు సీసాలు, కాళి విస్కి సీసాలు, కాళి సిగరెట్ బాక్స్ స్వాధీనం చేసుకున్నారు.

# 3041 మంది నిరుద్యోగ అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపిక

## మెగా జాబ్ మేళాలో ఎంపికైన వారి వివరాలను వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం/ హుజూర్ నగర్:** హుజూర్‌నగర్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న 40 వేల మంది నిరుద్యోగ అభ్యర్థుల్లో 20463 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని, అందులో 3041 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన స్థానిక తన క్యాంప్ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. మెగా జాబ్ మేళాకు ఆన్లైన్ ద్వారా 40 వేల మంది నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, అయా విభాగాల వారిగా ఇంటర్వ్యూలకు హాజరు కాగా ఉద్యోగాలకు ఎంపికైన వారి వివరాలను ఆయన తెలిపారు. ఐటీ ,ఎడ్యు టెక్నాలజీ, స్కిల్స్ ట్రైనింగ్ విభాగంలో ఇంటర్వ్యూలకు 5547 మంది హాజరు కాగా, 827 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని,మరో 370 మంది అభ్యర్థుల ఉన్నత అర్హతల ఆధారంగా షార్ట్ లిస్ట్ జాబితాను రూపొందించినట్లు చెప్పారు.
అలాగే సర్వీస్ మొబైల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ విభాగంలో 3850 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా, 391 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారని, 804 మంది షార్ట్ లిస్టు రూపొందించినట్లు తెలిపారు. మ్యానుఫ్యాక్చరింగ్ , టెక్నికల్ రంగంలో 4520 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా, 610 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. బ్యాంకింగ్ ఫైనాన్స్, ఇన్సూరెన్స్ విభాగంలో 2440 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా ,713 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని చెప్పారు. ఫార్మా హెల్త్ కేర్ , హాస్పిటాలిటీ విభాగంలో 2167 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా, 210 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని, మరో 195 మంది అభ్యర్థుల షార్ట్ లిస్టును రూపొందించామని స్పష్టం చేశారు. ఆటోమొబైల్స్ రంగంలో 952 మంది ఇంటర్వ్యూకు హాజరుకాగా102 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని,154 మంది అభ్యర్థుల షర్ట్ లిస్టును సిద్ధం చేశామని తెలిపారు. లాజిస్టిక్, ఎయిర్ పోర్ట్ రంగంలో 1047 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా,188 మంది అభ్యర్థులు ఉద్యోగాలు కు ఎంపిక అయ్యారని,10 మంది అభ్యర్థుల షార్ట్ లిస్టును రూపొందించినట్టు చెప్పారు. ముందుగా జాబ్ మేళాను రెండు రోజులు నిర్వహించాలని నిర్ణయించినప్పటికీ ,ఇతర ప్రదేశాలలో జాబ్ మేళా నిర్వహించవలసి ఉన్న కారణంగా కొన్ని కంపెనీలు మాత్రమే ఆదివారం జాబ్ మేళాకు హాజరవుతున్న దృష్ట్యా ఆదివారం నిర్వహించదలచిన జాబ్ మేళాను వాయిదా వేసినట్లు స్పష్టం చేశారు. తిరిగి ఈ జాబ్ మేళాను ఎప్పుడు నిర్వహించేది తర్వాత ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు. హుజూర్‌నగర్‌లో నిర్వహించిన జాబ్ మేళాను విజయవంతం చేయడంలో సహకారం అందించిన ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఎస్ పి అధికారులు,సిబ్బంది అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ వెంచర్ల పై బోర్డులు...

## మళ్లీ రహస్యంగా గాయబ్..

## ప్రజల్లో ఆగ్రహం, అధికారుల నిర్లక్ష్యం

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామ రెవెన్యూ పరిధి సర్వే నెంబరు 5లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు రెండు ఎకరాల రెండున్నర ఎకరాల భూమిని కొనుగోలు చేసి అక్రమ పద్ధతుల్లో లేఅవుట్ వెంచర్ను ఏర్పాటు చేశారు. ఈ అక్రమ లేఅవుట్ వెంచర్‌ను గుర్తించి మండల అధికారులు ఇది అక్రమ లేఅవుట్ భూములు కొనకండి.. అనుమతులు లేవు అని హెచ్చరిక బోర్డులను అమర్చింది. అయితే ప్రజలకు ఈ నిజ స్థితి తెలియకుండా చేసేందుకు యత్నించినట్లుగా ఆ బోర్డు కొద్ది గంటల్లోనే గుర్తు తెలియని వ్యక్తులు తొలగించడం కలకలం రేపింది. అధికారులు నిజంగా కఠినంగా వైఖరి పాటిస్తే ఇలా ఎవరికి బోర్డులు తీసేసి ధైర్యం ఉండదు. ఇది మధ్యవర్తుల చేతి పనిగా కనిపిస్తుంది అంటూ గ్రామస్తులు మండిపడుతున్నారు. ఈ సందర్భంగా జనగాం గ్రామ సిపిఐ నాయకులు మాట్లాడుతూ వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చి అక్రమంగా ఫామ్ ల్యాండ్ మాఫియాను, అమ్ముతున్న వ్యక్తులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ అధికారులు, మండలాధికారులు మళ్ళీ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. అక్రమ వెంచర్లపై శాశ్వత పరిష్కారం చూపకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఏఐవైఎఫ్ యువజన సంఘం నాయకులు హెచ్చరించారు.



# అభివృద్ధే అంతిమ లక్ష్యం

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## నాంపల్లి మండలానికి కోట్ల రూపాయల నిధులు



**ప్రజాపక్షం/నాంపల్లి:** మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి అంతిమ లక్ష్యంగా ముందుకు వెళ్తామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. శనివారం మండల కేంద్రంలో రూ. 24 కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రి నుండి కేతపల్లి క్రాస్ రోడ్ వరకు నిర్మించనున్న నాంపల్లి గ్రామంలో రోడ్డు వెడల్పు పనులు డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి పసునూరు గ్రామం నుండి వెంకటంపేట మీదుగా సాగర్ రోడ్డు వరకు 25 కోట్ల రూపాయల వ్యయంతో డబుల్ రోడ్డు పనుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకులు మునుగోడు నియోజకవర్గం పట్టించుకోకపోవడంతో అభివృద్ధికి నోచుకోలేదని ఇకనుండి మునుగోడు అభివృద్ధి చెందే విధంగా అనుక్షణం కృషిచేసి అన్ని విధాల సదుపాయాలను కల్పించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, నెల్లికంటి సత్యం విద్యావ్యవస్థలో అనుకున్న మేర మెరుగైన సదుపాయాలు లేవు అని ప్రభుత్వ బడుల పైన ప్రభుత్వ, ఆసుపత్రుల పైన నమ్మకం కలిగించే పని చేయాలనేది మా లక్ష్యం, ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. సెప్టెంబర్ 05 గురుపూజోత్సవ సందర్భంగా విద్యార్థులకు వినూత్న రీతిలో విద్యను బోధించి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను శనివారం ఎంపీడీవో కార్యాలయంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన వారు హాజరయ్యారు. మునుగోడు నియోజకవర్గంలో 330 పాఠశాలలు ఉంటే వాటిలో 10 వేల మంది స్టూడెంట్స్ లేరు. సగటును ఒక పాఠశాల 30 నుండి 35 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. మునుగోడు మోడలే ఫ్యూచర్ తెలంగాణ రోల్ మోడల్ కాబోతుంది. ఆ విధంగా ఆలోచన చేస్తున్నామని అన్నారు. దీనికి గ్రామస్తులు తల్లిదండ్రులు సహకారం కూడా అవసరమని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో డిసిజిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో రామకృష్ణ శర్మ, తహసీల్దార్ దేవా సింగ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వెలుగోటి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, జిల్లా నాయకులు పేరెడ్ల రఘుపతి రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆర్ అంజాచారి, సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గిరి రమణ, సహాయ కార్యదర్శి రాజు, కార్యవర్గ సభ్యుడు వెంకటయ్య పాల్గొన్నారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**ప్రజాపక్షం/చండూరు:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం, ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం చండూరు మండలం గుండ్రపల్లి గ్రామంలో ఐకెపి సెంటర్ నాగార్జున జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (ఎన్‌డిసిఎంఎస్) లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ఆరుకాలం కష్టపడి పండించిన పంటను ఎట్టి పరిస్థితులలో మధ్య దళారులకు అమ్ముకొని మోసపోవద్దని రైతలకు సూచించారు.





## రైతుల కష్టానికి ప్రతిఫలం దక్కాలి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** రేయింబవళ్ళు కష్టపడిన రైతుల కష్టానికి ప్రతిఫలం దక్కాలని మద్దతు ధర ఇచ్చి రైతుకు మేలు జరిగేలా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలని పోచంపల్లి పిఏసిఎస్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ కీలక నేత కందాడి భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని దంతూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఎంపిటీసీ బత్తుల శ్రీశైలం మాధవి గౌడ్‌తో కలిసి ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ రైతుల పండించిన పంటకు శ్రమ ఫలం దక్కేలా ప్రతి ఒక్కరము రాజకీయాలకు అతీతంగా పనిచేస్తామని రైతుల పక్షాన నిలిచి పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి పిఏసిఎస్ వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రైతు సంఘాల నాయకులు రైతులు పాల్గొన్నారు.

## బీమా పత్రాలు అందజేత



**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం) :** మండల కేంద్రానికి చెందిన మాజీ మార్కెట్ డైరెక్టర్ బిఆర్ఎస్ నాయకులు గడ్డం దశరథ గౌడ్ ఆలేరు మాజీ శాసనసభ్యురాలు, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆటో కార్మికులకు రూ.10 లక్షల ప్రమాద బీమా చేయిస్తానని ఇచ్చిన హామీ ప్రకారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆటో యూనియన్ కార్మికులకు 32 మందికి రూ.10 లక్షల పోస్టల్ ప్రమాద బీమా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు దశరథ, ప్రధాన కార్యదర్శి ఎలగందుల విజయ్, కార్మికులు గడ్డం వెంకన్న, కదిరే ఎల్ల స్వామి, గట్టు దశరథ, ఎండి షానూర్, ఎండి జహంగీర్, కానుకుంట్ల మహేష్, సిగ మల్లేష్, వరికుప్పల కిష్టయ్య, జ్ఞానేశ్వర్, శౌరి, శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులు గడ్డం దశరథ గౌడ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గౌడ కార్మిక సంఘం అధ్యక్షుడిగా సైదులు

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండలకేంద్రంలో శనివారం పూజారి సైదులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బొమ్మగాని లక్ష్మయ్య, గడ్డం సోమన్న, బోయపల్లి కంట్లం, అధ్యక్షులుగా పూజారి సైదులు, ఉపాధ్యక్షులుగా భూపతి సైదులు, అంబటి బుచ్చయ్య గౌడ్, బొమ్మగాని సైదులు, చిత్తలూరి కృష్ణ, ప్రధాన కార్యదర్శిలుగా కన్నె వీరస్వామి, కూటికంటి రమేష్, కప్పల వెంకన్న, కార్యదర్శిగా కొంపెల్లి లాలయ్య, మునికుంట్ల సోమయ్య, సహాయకార్యదర్శులుగా బండి సత్తయ్య, బీసు నాగరాజు, కోశాధికారులుగా అంబటి బాస్కర్, కంబంపాటి వరదయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# జాబ్‌మేళాకు తరలివెళ్లిన యువత

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాకు మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున యువత తరలివెళ్లారు. స్థానిక క్యాంప్ కార్యాలయం నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మూడు బస్సుల్లో వెళ్తున్న యువతకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని చెప్పారు. చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని చెప్పారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా




జాబ్‌మేళా నిర్వహించినట్లు తెలిపారు. నియోజకవర్గం నుంచి వేలాది మంది యువకులు ఈ జాబ్‌మేళాకు తరలివెళ్లారని చెప్పారు. తరలివెళ్లిన నిరుద్యోగ యువతకు ఆయన ఆల్ ది బెస్ట్ చెప్పారు.

# వినియోగదారులను మోసంచేస్తే చర్యలు తప్పవు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** వ్యాపారులు తునికలు, కొలతలలో వినియోగదారులను మోసం చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా తునికల, కొలతల అధికారి కె.వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని శ్రీసాయి శ్రీనివాస, హరిహర పుత్ర రైస్ మిల్లులు, సిరిపురం, సర్నేనిగూడెం, వెల్లంకి, రామన్నపేట ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని కాంటాలను, వెయింగ్ మిషన్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ధృవీకరించని బాట్లను, తరాజులను, తూకం యంత్రాలను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించరాదని సూచించారు. వినియోగదారుల యేమరపాటుగా ఉంటే మోసపోయే అవకాశం ఉందని, కొలతలు, తూకాల వేసే సందర్భంలో చూసిచూడనట్లుగా వ్యవహరించవద్దన్నారు. అనుమానం ఉంటే వేరే కాంటాపై సరి చూసుకోవాలని, తేడాలు ఉంటే నిగ్గదీసి అడగాలని, వెంటనే సంబంధిత తూనికలు, కొలతల అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. మేమెప్పుడు అందుబాటులో ఉంటామని ఆయన తెలిపారు. ఆయన వెంట పీఏసీఎస్, ఐకేపీ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# రేడియాలజిస్ట్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** గత రెండు మూడు నెలల నుంచి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రేడియాలజిస్ట్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిసి జెఏసి జిల్లా అధ్యక్షులు భద్రబోయిన సైదులు అన్నారు. శనివారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ముందు నిరసన వ్యక్తం చేసి అనంతరం విలేకరులతో మాట్లాడారు. జనరల్ ఆసుపత్రిలో డాక్టర్లు పిస్క్రిప్షన్ షీట్‌పై రాసే మందులు ఆసుప్రతిలో అన్ని దొరకడం లేదన్నారు. ప్రైవేట్ మెడికల్ షాపులను ఆశ్రయించాల్సిన పరిస్థితి రోగులకు ఏర్పడిందని దీని ద్వారా వారికి ఆర్థిక భారం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అన్ని మందులను ఆసుపత్రిలోనే ఉచితంగా ఇచ్చే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఎంఆర్ఐ స్కానింగ్ లేకపోవడం అనేది చాలా విచిత్రంగా ఉందన్నారు. వెంటనే రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించకపోతే బిసి జెఏసి తరపున పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బైరోజు మదనాచారి, బడుగుల నాగార్జున యాదవ్, మట్టిపల్లి నాగరాజు, ముత్యపు నాగేంద్రబాబు, యోగి, శ్యామ్, నరేష్, అఖిలేష్, వెంకటేష్ పాల్గొన్నారు.




## ఘనంగా నాగేంద్రునికి పూజలు



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జిల్లాలో నాగుల చవితి సందర్భంగా భక్తులు ఘనంగా నాగేంద్రునికి ప్రత్యేక పూజలు జరిపారు. తెల్లవారుజాము నుండే వివిధ దేవాలయాలలో, పుట్టల వద్ద పాలు, గుడ్లుతో నాగేంద్రునికి అభిషేకం చేశారు. జిల్లా కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం మొదటి శనివారం, నాగుల చవితిని పురస్కరించు కొని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టలో నా గేంద్రుడికి పాలుపోశారు. ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, సంకర్షణ



ఆచార్యులు, శ్రీహరి ఆచార్యులు తిరుమంజన స్నపనం అభిషేకం నిర్వహించి విశేష అర్చనలు చేశారు. భక్తలకు ఇబ్బందులు కలగకుండా ఆండాళ్‌గోష్ఠి సభ్యులు సేవలు అందించగా ఆలయ కార్యానిర్వహణాధికారి వై శ్రీనివాస రెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు.

**ప్రజాపక్ష/ కోదాడ:** కోదాడ పట్టణ పరిధి తమ్మర, గుంటి రఘునాథస్వామి దేవాలయం, బ్రహ్మంగారి దేవాలయం, హుజూర్‌నగర్ రోడ్డులోని అయ్యప్ప స్వామి దేవాయలంలో నాగుల చవితి పండుగను భక్తులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. అనంతరం తమర శ్రీసుబ్రహ్మణ్యస్వామి దేవాయలంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాయల కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆదేశానుసారం మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట ఆధ్వర్యంలో లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్ పాఠశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు అవగాహన విద్యార్థులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన ఉండాలని, బయ సమాజంలో బాలికల పట్ల ఎన్నో రకాల అఘాయిత్యాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత ఉండాలన్నారు. విద్యా హక్కు చట్టం,పోక్సో చట్టం, మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాలు, బాల కార్మికుల చట్టాలు, బాల్య వివాహాలు, తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే లీగల్ ఎయిడ్ క్లీనిక్ ద్వారా లీగల్ సర్వీసెస్ దృష్టికి తీసుకొచ్చిసమస్యలకు పరిష్కారం పొందాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నామ ముత్తమ్మకు ఘన నివాళి





**ప్రజాపక్షం / కోదాడ:** మండల పరిధి గణపవరం గ్రామానికి చెందిన సూర్యాపేట జిల్లా కబాడీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నామ నరసింహారావు తల్లి ముత్తమ్మ(68) శనివారం గుండె పోటుతో మృతి చెందారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, జిల్లా కబాడీ అసోసియేషన్ అధ్యక్షులు అల్లం ప్రభాకర్‌రెడ్డి, ఎం.ఎస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డిలు ఘనంగా నివాళి అర్పించారు. వీరితో పాటు గ్రామ మాజీ సర్పంచ్‌లు వట్టికూడి గురవయ్య, పొట్ట కిరణ్‌కుమార్, ఖమ్మం జిల్లా కబాడీ అసోసియేషన్ కార్యదర్శి క్రిష్టోఫర్, సీతరాంరెడ్డి, ఇర్ల నారాయణరెడ్డి, పోశం కొండల్, పొట్ట జగన్‌మోహన్‌రావు, కోదాడ జడ్పీహెచ్‌ఎస్ వారర్స్ ఆర్. జానకిరాంరెడ్డి, మంద శ్రీనివాస్, పంది కల్యాణ్, పాముల భాస్కర్, నాయుడు, అనంతగిరి బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## డిసిసి పదవుల్లో బిసిలకు సముచిత స్థానం కల్పించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కాంగ్రెస్ పార్టీ డీసీసీ పదవుల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. శనివారం ఆయన పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అగ్రవర్ణాలకే నామినేటెడ్ పదవులు పెద్ద సంఖ్యలో ఇచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో అగ్రవర్ణ పాలన నడుస్తుందే తప్పా బలహీనవర్గాలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం ముందడుగులు వేయడం లేదన్నారు. కార్యక్ర మంలో పగిడి జీడీయ్యయాదవ్, పోలగాని వెంకటేష్‌గౌడ్, జక్కా నాగేశ్వర్‌రావు, ఎర్రబెల్లి గంగాధర్, నరేష్, శంకర్, మహేందర్, సాయి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.





## ఎర్రగుంటపల్లిలో ఎమ్మెల్యే మార్నింగ్ వాక్

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలంలోని ఎర్రగుంట పల్లి గ్రామంలో శనివారం జనహిత ఎంఎల్ఏ మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఏ బాలునాయక్ గ్రామంలోని కాలనీలలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పర్యటించి, గ్రామ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకొని అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలను

## తెలంగాణ ఎంఎస్ఎంఇ పాలసీపై అవగాహన

**ప్రజాపక్షం/మోటకొండూరు :** మోటకొండూరు మండలంలో ఉన్న ప్రస్తుత , అభ్యుదయ పారిశ్రామికవేత్తలు ఆసక్తి ఉన్న యువతి, యువకులు మహిళలు, ఇప్పటికే వ్యాపారంలో రాణిస్తున్న వారు, వ్యాపారం (బిజినెస్) చేయాలనే ఆలోచన ఉన్నవారికోసం, జిల్లా పరిశ్రమల కేంద్రం (డిఐసి), యాదాద్రి భువనగిరిలోని ఎంటర్ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ సెల్ (ఈడిసి)ద్వారా తెలంగాణ ఎంఎస్ఎంఈ పాలసీ పై అవగాహన కార్యక్రమం ఈ నెల 29న మోటకొండూర్ మండల కేంద్రంలో నిర్వహించబడుతుందని జిల్లా ఈడీసి మేనేజర్ కుమ్మరికుంట్ల రంజిత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎంఎస్ఎంఈ పాలసీ, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు, రుణాలు సబ్సిడీలు, ఉద్యమ అభివృద్ధి అవకాశాలు, డిజిటల్ మార్కెటింగ్ పరిజ్ఞానం మౌలిక వసతులు వ్యవస్థాపక శిక్షణ ,అభివృద్ధి వంటి అంశాలపై నిపుణులు మార్గదర్శనం చేస్తారని ఆసక్తి కలిగిన వారు పాల్గొనాలని కోరారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండలంలోని తుక్కాపురం గ్రామంలో సంఘపాక లక్ష్మమ్మ మృతి చెందగ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ ఉప సర్పంచ్ మారుపాక అంజయ్య రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ దయ్యాల రాజు, సంఘపాక బాల నరసయ్య, నాగేష్ పాల్గొన్నారు.

## చెరువు అలుగు

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** శుక్రవారం రోజంతా కురిసిన వర్షానికి అడ్డగూడూరు పెద్ద చెరువు మూడేళ్ల తర్వాత అలుగుపోస్తుంది. అలాగే ధర్మారం చెరువు అలుగుపోస్తుంది చెరువుల కింది పొలాల్లో నీటి ప్రవాహంతో వరి పంటలు ఆరకుండా రైతులకు నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.



# రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ బకాయిలు విడుదల చేయాలి




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** పదవీ విరమణ పొంది 18 నెలలు గడుస్తున్నప్పటికీ ఉద్యోగుల కు రావలసిన పెన్షన్ బకాయిలు ఇప్పటికీ విడుదల కాలేదని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బిక్షపతి,రామకృష్ణారెడ్డి లు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నల్లగొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాకు రావాల్సిన జిపిఎఫ్ టీఎస్ జివిఎల్ పి ఆర్ సి బెనిఫిట్స్ డబ్బులు నయా పైసా కూడా చెల్లించలేదని మేము దాచుకున్న డబ్బులు మాకు ఇవ్వకుండా ప్రభుత్వం అందాల పోటీల కోసం ఎగబడి నిధులు కేటాయించారని వారు ఆరోపించారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం పాఠాలు చెప్పిన మాకే ఈ వయసులో ముప్పు తిప్పలు పెట్టడం ముఖ్యమంత్రికి భావ్యం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పెన్షన్ బకాయిలు రాక 16 మంది ఆర్థికంగా అనారోగ్య సమస్యలతో పిల్లల వివాహాలు చేయలేక చేసిన అప్పులు చెల్లించలేక లోన్లు కట్టలేక అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మాకు న్యాయంగా రావలసిన పెన్షన్ బకాయిలు వెంటనే ఏక మొత్తంగా విడుదల చేయాలని ముఖ్యమంత్రిని, ఆర్థిక మంత్రిని అధికారులను కోరుతున్నామని వారు పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగులు మల్లేష్ శ్రీరాములు, కృష్ణారెడ్డి, ధనుంజయ్, సుదర్శన్, వెంకటేశ్వర్లు, నరసింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

## గిట్టుబాటు ధర కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు



**ప్రజాపక్షం /హాలియా:** రైతులకు గిట్టుబాటు ధర కల్పించే ఉద్దేశంతోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు అనుముల తాసిల్దార్ రఘు తెలిపారు. శనివారం మండలంలోని చింతగూడెం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రఘు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం, దొడ్డు రకం ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కేంద్రాల వలన రైతులకు అందుబాటులో దాని అమ్ముకునే అవకాశం ఉండడం గిట్టుబాటు ధర అందడంతో పాటు సన్నరకంధాన్యానికి బోనస్ కూడా అందివ్వనున్నట్లు ఆయన చెప్పారు. అందువలన రైతులు ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ, ఏపీఎం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాసాలమర్రిలో లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి చర్యలు



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని వాసాలమర్రి గ్రామాన్ని పల్లెబాట కార్యక్రమం సందర్భంగా విద్యుత్ శాఖ డివిజన్ ఇంజనీర్ (డి.ఇ) వెంకటేశ్వర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో గత కొంతకాలంగా కొనసాగుతున్న లో వోల్టేజ్ సమస్యపై స్థానిక ప్రజలు ఆయన దృష్టికి తీసుకురావడంతో, వెంటనే విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డి 25 కేవీ లైనుని బిగించాలని తెలిపారు. గ్రామ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. సమస్య పరిష్కారార్థం వాసాలమర్రి గ్రామానికి 25 కే.వి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ సిబ్బందికి వెంటనే ట్రాన్స్ఫార్మర్ను అమర్చాలని ఆదేశించారు. గ్రామంలోని బావులవద్ద ఉన్న లూజ్ లైన్లను గుర్తించి వెంటనే సరిచేయాలని, గ్రామంలో ఎక్కడైనా విద్యుత్ సంబంధిత సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ప్రజల సహకారంతో సామరస్యంగా పనిచేసి గ్రామానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటామని డి.ఇ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఏ వెంకటేశ్వర్లు, ఏఈ బిక్షపతి, లైన్ ఇన్స్పెక్టర్ పట్టాభిరామ్, లైన్ మెన్ నరసింహులు, హెల్పర్ జంగయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## 4వ మహాసభలను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/నూతనకల్ :** ఈనెల 27న తుంగతుర్తి మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర గార్డెన్లో జరిగే తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బత్తుల జనార్ధన్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో మహాసభలకు సంబంధించిన కరపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికులకు, వృత్తి ఫించన్ రూ.4వేలకు పెంచాలని, గీతన్న బంద్ను అమలు చేసి, ఎక్స్గ్రేషియాను వెంటనే రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సభ్యత్వం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వం నీరా పాలసీని అమలు చేయాలని కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలన్నారు. ఈ జిల్లా మహాసభలకు రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూడిద మల్లయ్య, బండపల్లి సాగర్, రమేష్, మద్దెల సురేందర్, బత్తిని లింగయ్య, బండపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/గుండాల;** మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ గుండాల మండల కార్యదర్శి అనంతులు రామచంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ధరణీ పోయి భూ భారతి వచ్చినప్పటికి భూ సమస్యలు పరిష్కారం కాక రైతులు రెవెన్యూ కార్యాలయం చూట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూ సమస్యలను పరిష్కరించడంలో రెవెన్యూ యంత్రాంగం పూర్తిగా విఫలం అయిందని ఆయన ఆరోపించారు. మండలంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోసం రైతులను సంఘటితం చేసి కార్యచరణ రూపొందించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రైతులు తమ భూముల సమస్యలను పరిష్కరించాలని మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకొని సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికి భూ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని అన్నారు. ఇప్పటికైనా రైతుల భూ సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## తెలంగాణ ఎంఎస్ఎంఇ పాలసీపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలో ఉన్న ప్రస్తుత , అభ్యుదయ పారిశ్రామికవేత్తలు ఆసక్తి ఉన్న యువతి, యువకులు, మహిళలు, ఇప్పటికే వ్యాపారంలో రాణిస్తున్న వారు వ్యాపారం చేయాలి అనే ఆలోచన ఉన్న వారి కోసం జిల్లా పరిశ్రమల కేంద్రం(డిఐసి) యాదాద్రి భువనగిరి జిల్లా ఎంటర్ ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ సెల్ ద్వారా తెలంగాణ ఎంఎస్ఎంఈ పాలసీ పై అవగాహన కార్యక్రమం ఈనెల 29న మోటకొండూరు మండలంలో నిర్వహించబడుతుందని జిల్లా ఈడిసి మేనేజర్ కుమ్మరికుంట్ల రంజిత్ కుమార్ శనివారం తెలిపారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎంఎస్ఎంఈ పాలసీ ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు, రుణాలు, సబ్సిడిలు, ఉద్యమ అభివృద్ధి అవకాశాలు, డిజిటల్ మార్కెటింగ్ పరిజ్ఞానం మౌలిక వసతులు, వ్యవస్థాపక శిక్షణ మరియు అభివృద్ధి వంటి అంశాలపై నిపుణుల మార్గదర్శనం చేస్తారు. వివరాలకు 9347880615కి సంప్రదించి పేరును నమోదు చేసుకోవాలని సూచించారు.

## రూ.30వేలు నష్టపరిహారం చెల్లించాలి



**ప్రజాపక్షం/వేములపల్లి:** అకాల వర్షాలతో పంట నష్టపోయిన కౌలు రైతులకు ప్రభుత్వం30,000 నష్టపరిహారం చెల్లించాలని భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకులు కట్ట మల్లేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు వేల ఎకరాలు నేలకొరిగిపోయి పంట నష్టం జరిగిందని అన్నారు. శనివారం ఆయన మండలంలోని పలు గ్రామాలలో పంట పొలాలను పరిశీలించారు. అందులో భాగంగా శెట్టిపాలెంలోని కట్కూరి వేణు 9 ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తునాడు గత రెండు మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు పంట మొత్తం నేల వాలిపోయి పంట పొలాలపై నీరు వరద కాలువల ప్రవహించి పండిన పంట అంతా మొలకెత్తిందని అది చూసిన రైతు గుండె బాదుకొని ఏడ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపంగ సైదులు పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణు, నక్క శ్రీదర్, పెదమాం వీరస్వామి, బోయ సైదులు, చెంచు రాములు, బొల్లెద్దు వెంకన్న, కోడి రెక్క నాగయ్య పాల్గొన్నారు.

## రామస్వామి మృతి బాధాకరం



**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలం గోన బోయినపల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కేశమల్ల రామస్వామి మృతి బాధాకరం అని రిటైర్డ్ ప్రిన్సిపాల్, అంబేద్కరిస్ట్ రాజారావు, మాలమహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు బోయిని చంద్రమౌళిలు అన్నారు. శనివారం రామస్వామి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సైదులు, మల్లేష్, బాలకృష్ణ, రామకృష్ణ, చెన్న య్య, మురళి, శ్రీను, మనోహర్, ముఖేష్ ఉన్నారు.



## విద్యా వ్యవస్థకు పెద్దపీట

**ప్రజాపక్షం/దేవరకొండ;** ప్రభుత్వ విద్యా బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం దేవరకొండ మండలంలోని ముదిగొండ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో మరమ్మతుల పనులను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఈఐ నిధుల నుండి మంజూరు అయిన రూ. 26.85లక్షల వ్యయంతో మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, మాజీ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, నర్య, సీత్య, ఎంపిడివో డానియల్, ప్రధానోపాధ్యాయురాలు హనుమకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



**ప్రజాపక్షం/చండూరు:** సెప్టెంబర్ 05 గురుపూజోత్సవ సందర్భంగా విద్యార్థులకు వినూత్న రీతిలో విద్యను బోధించి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను శనివారం రోజున చండూరులోని ఎమ్మార్సీ భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ఎంపిడిఓ యాదగిరి , ఎంఈఓ సుధాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పి. యాదయ్య, టి.శ్రీనివాస్, జి. ప్రసాద్, బి. శ్రీనివాసులు , పి. నరేష్ ,కె.ధనమ్మ, ఎన్. సైదులు, ఎన్. మధు, సిహెచ్ నరేందర్, ఆర్. అర్చనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సరస్వతి , కోటేశ్వర్ రెడ్డి , వివిధ సంఘాల అధ్యక్షులుఎం. వెంకటేశ్వర్లు, ఎన్.సైదులు , వి.సైదులు , శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం

**ప్రజాపక్షం/నందికొండ:** అదృశ్యమైన వ్యక్తి మృతదేహం 2రోజుల తర్వాత లభ్యమైంది. ఈ ఘటన నందికొండ మున్సిపాలిటీలో చోటుచేసుకుంది వివరాలిలా ఉన్నాయి నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీకి చెందిన ఆత్మకూరు రామలింగేశ్వరరావు (47) గురువారం ఉదయంశివాలయం వెళ్లివస్తానని తమ కుటుంబ సభ్యులకు చెప్పి వెళ్లి ఎంతకు తిరిగి రాకపోవడంతో వారు శివాలయం దగ్గరకు వెళ్లి చూడగాఅతను ఉపయోగించే బైకు చెప్పులుకనిపించడంతో చుట్టుపక్కల, తెలిసిన వారిని ఆరాతీసినా ఆచూకీ లభించలేదు. దీనితో అతని భార్య స్థానిక పోలీస్ స్టేషన్లో తన భర్త అదృశ్యమైనట్లు ఫిర్యాదు చేయగా పోలీసులు గురువారం మిస్సింగ్ కేసు కింద నమోదు చేశారు. అయితే శనివారం ఉదయంకొత్త బ్రిడ్జి అవతల జమ్మల కోట తండా వద్ద కృష్ణానది మీద ఒక మృతదేహం కనిపించడంతో స్థానిక జాలర్లు అది ఆత్మకూరిరామలింగేశ్వరరావు మృతదేహంగా గుర్తించి కు టుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. రామలింగేశ్వరరావు అప్పుల భారం అధికమవడంతో తీవ్ర మనస్థాపంతో ఆత్మహత్య చేసుకుని ఉంటాడని స్థానికులు అంటున్నారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# టెన్త్ విద్యార్థులకు అభ్యాస దీపికల పంపిణీ



**ప్రజాపక్షం/నందికొండ:** పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా అడుగులు వేయాలని మండల విద్యాధికారి తరి రాము అన్నారు. గురువారం అయన స్థానిక వేమూరి అభిరామేశ్వరరావు మోడల్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అభ్యాస దీపికలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిద్యార్థులు ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఈ అభ్యాస దీపికలు ఉపయోగించుకోవాలని మండల విద్యాధికారి తెలియజేశారు గత విద్యా సంవత్సరంలో ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు పెద్దవూర మండలంలోనే ఉత్తమ ఫలితాలు సాధించారని ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు కూడా మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, మంచి పేరు తేవాలని మండల విద్యాధికారి కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషు,రాజబాబు, అంజయ్య , లాలూ పాల్గొన్నారు.

## భారత ఆహార సంస్థలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ప్రజల్లో నిజాయితీ, నిబద్ధత, పారదర్శకత పట్ల అవగాహన కల్పించి, నిష్పాక్షికతతో కూడిన పరిపాలనకు ఉద్యోగులు, విద్యార్థులు పౌరులను ప్రోత్సహించే లక్ష్యంతో భారత ఆహార సంస్థ పనిచేస్తుందని నల్లగొండ డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్ అన్నారు. శనివారం ఆహార సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత ఆహార సంస్థ విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను పురస్కరించుకొని డివిజనల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 27 నుంచి నవంబర్ రెండు వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంస్థ ముఖ్య కార్యాలయం న్యూ ఢిల్లీ వారి ఆదేశాల మేరకు విజిలెన్స్, మనందరి బాధ్యత అనే ఇతివృత్తంతో సంస్థ ఉద్యోగులు , సామాన్య ప్రజానీకం లో అవగాహన పెంచేలా వర్క్ షాప్, వ్యాస రచన , క్విజ్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నా రు. అదే విధంగా ఉక్కు మనిషి సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా సమగ్రత ప్రతిజ్ఞ కూడా నిర్వహించబడుతుందని, ఆయా కార్యక్రమాల్లో ఉద్యోగులంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సంస్థ సీనియర్ అధికారులు కేఎన్కే ప్రసాద్ , సెక్షన్ సిబ్బంది అశ్విని సునంద , ప్రజా సంబంధాల విభాగం సిబ్బంది సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదవసారి రక్తదానంతో పలువురికి ఆదర్శం



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పదవసారి రక్తదానం చేసి యువతకు, నేటి సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాడు తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన డొంకేన రాజు గౌడ్. భువనగిరి జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల త్యాగలకై నిర్వహించిన రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పోలీసులపై గౌరవంగా రక్తదానం చేయడం తమకు గర్వకారణం అని తుర్కపల్లి, ముల్కలపల్లి యువకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుట్ట సిఐ శంకర్ గౌడ్, తుర్కపల్లి ఎస్సై తక్యుద్దీన్ పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మేకల పాండు యాదవ్, డొంకెన వంశీ గౌడ్, ఆకుల దుర్గాప్రసాద్, బోయిని కిరణ్ కుమార్, నరేష్ యాదవ్, తలారి సాయి, రాజు, తునికి మధుకర్, తుర్కపల్లి, ముల్కలపల్లి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రుణమాఫీ , భరోసా అమలు చేయాలి

**ప్రజాపక్షం/చండూరు:** చేనేత కార్మికులకు రుణమాఫీ ,చేనేత భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలని ,పెండింగ్‌లో ఉన్న త్రిఫ్ట్ ఫండ్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం చండూరు తహసీల్దార్ కార్యాలయం ముందు చేనేత కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ చంద్రశేఖర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత పరిరక్షణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్ , సంగెపు విష్ణుమూర్తి, గజం రాజు, చెరిపల్లి రాజు, గంజి వెంకటేశం , సుదర్శన్ ,మార్కండేయ, రామకృష్ణ, శ్రీను, రవి పాల్గొన్నారు.



## 26న రాధేయ పురస్కారాల ప్రదానోత్సవం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఈనెల 26వ తేదీన మాతృమూర్తి లచ్చుమ్మ, మాతృకవి రాధేయ స్మారక పురస్కారాల ప్రదానోత్సవం పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్, శాంతి నగర్,లో జరుగుతుందని పురస్కార కమిటీ మరియు రాచమల్ల ఫ్యామిలీ ట్రస్ట్ తెలిపింది. ట్రస్ట్ చైర్మన్ ప్రొఫసర్ రాచమల్ల శ్యాంసుందర్ మాట్లాడుతూ మాతృమూర్తి లచ్చుమ్మ పురస్కారాన్ని ప్రముఖ ప్రజాకవి జయరాజుకు, మాతృకవి రాధేయ పురస్కారాన్ని ప్రముఖ అష్టావధాని అవుసుల భాను ప్రకాష్ కు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. డాక్టర్ పురుషోత్తమాచార్య అధ్యక్షత వహించనున్న ఈ సభకు ముఖ్య అతిథిగా ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, అతిథులుగా డాక్టర్ ఓగురి నాగేశ్వరరావు, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, పెరుమాళ్ళ ఆనంద్ డాక్టర్ సాదమ్ ఐలయ్య, డాక్టర్ అనిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌జి కళాశాల స్టాఫ్ క్లబ్ కార్యదర్శిగా సుధాకర్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నాగార్జున ప్రభుత్వ కళాశాల స్టాఫ్ క్లబ్ కార్యదర్శిగా సిహెచ్ సుధాకర్ ఎన్నికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ తెలిపారు. శనివారం పట్టణంలోని ఎన్‌జి కళాశాల అధ్యాపకుల విస్తృత స్థాయి సమావేశంలో స్టాఫ్ క్లబ్ కార్యదర్శిగా సుదాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ ఎన్‌జి కళాశాల స్టాఫ్ కు ఎదురయ్యే అన్ని సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కళాశాల పూర్వ విద్యార్తిగా తనకు దక్కిన అరుదైన గౌరవమని అన్నారు. తనను నమ్మి తన మీద బరువైన బాధ్యతను పెట్టినందుకు ఉద్యోగులందరికీ దన్యవాదాలు తెలిపారు. నూతంగా ఎన్నికైన కార్యవర్గం. అధ్యక్షులు డాక్టర్ పరంగి రవికుమార్, కార్యదర్శి చిలుముల సుధాకర్. సభ్యులు డాక్టర్ ఆదె మల్లేశం, వెంకట్ రెడ్డి, వాసుదేవు, గోవర్ధనగిరి, శివరాణి, వెంకటేశం. నూతన కార్యవర్గాన్ని డాక్టర్ అంతటి శ్రీనివాస్,డాక్టర్ ప్రసన్న కుమార్,డాక్టర్ వెల్దండి శ్రీధర్, బి. నాగరాజు,అనిల్ అబ్రహం,మునిస్వామి, భాగ్యలక్ష్మి,జ్యోత్స్న,లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది వారిని అభినందిచారు.

## ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/మాడుగులపల్లి :** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా 14వ జాతీయ మహాసభల సందర్భంగా మండల కేంద్రంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి స్థానిక ఆధ్వా సంఘం సభ్యులతో కలసి మహిళ సమస్యలను అడిగి తెలుసుకుంటూ 14వ మహాసభల గురించి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ని చట్టాలు వచ్చినా కూడా డ్రగ్స్, మద్యం మత్తులో ఆకతాయిల ద్వారా మహిళలు, బాలికలల పై అత్యాచారాలు అఘాయిత్యాలు రోజురోజుకీ పెరుగుతూనే ఉన్నాయని,వీటిని నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని ఆమె అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధని, మండల కార్యదర్శులు తంగేళ్ల నాగమణి,అని రెడ్డి మాధవి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

**ప్రజా పక్షం/ హాలియా:** నాగుల చవితి ని మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శనివారం నాగుల చవితి సందర్భంగా మండలంలోని పేరూరు గ్రామంలో గల శివాలయంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పేరూరులో గల పురాతన శివాలయానికి మహిళా భక్తులు ఉదయం నుంచే పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రతి నాగుల చవితి ఉత్సవానికి ఆలయ సిబ్బంది ఇక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారు. దీనిలో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన మహిళా భక్తుల శివాలయంలో నాగుల చవితి ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



# సైబర్ సెక్యూరిటీపై అవగాహన కలిగి ఉండాలి

### జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్




**ప్రజాపక్షం/మణుగూరు:** సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కలిగియుండాలని సింగరేణి జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖకు సంబంధించిన ఐటి సెల్ విభాగం ఆదేశం మేరకు సింగరేణి యాజమాన్యం శనివారం మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా ఏరియాలో పని చేస్తున్న సంబంధిత సిబ్బందికి ఉదయం, అధికారులకు సాయంత్రం అవగాహన కార్యక్రమాలు చేబట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ముఖ్య అతిధిగా పాల్గొని ఈ కార్యక్రమంలో ప్రసంగిస్తూ నేడు సైబర్ నేరగాళ్ళు ఎంతటి మోసాలకు పాల్పడుతున్నారో మనమందరం ప్రతి రోజు వివిధ మాధ్యమాల ద్వారా తెలుసుకుంటూనే ఉన్నామన్నారు. కావున స్క్యామర్ల బారిన పడకుండా ఉండేందుకు సైబర్ హైజెనిక్ తప్పనిసరిగా పాటించాలి అన్నారు. అందుకు గాను సైబర్ సెక్యూరిటీ చర్యలను పటిష్టంగా చేబట్టాలి అన్నారు. సంస్థల డేటా బేస్ లను లక్ష్యంగా చేసుకొని మోసగాళ్ళు నిధులు లేదా డేటాను దొంగలించే ప్రయత్నం చేయకుండా సైబర్ భద్రత వ్యవస్థ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ నుంచి విచ్చేసిన డిజిఎం(ఐటి) ఎం. శ్రీనివాస రావు, డివై. సిఐఎస్ఓ అండ్ మేనేజర్ (ఐటి) డి.ఎస్, నానా ఫద్నవిస్ అధికారులకు, సిబ్బందికి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరిస్తూ హానికరమైన సైబర్ కార్యకలాపాలు ప్రజల భద్రతకు, మన జాతీయ, ఆర్థిక భద్రతకు ముప్పు కలిగిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్, ఏఎస్ వెంకట రామా రావు, ప్రాజెక్ట్ అధికారి పికేఓసి వీరభద్ర రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ మణుగూరు ఓసి ఈ. శ్రీనివాస్, ఏజిఎం(ఐఈడి) సిహెచ్ రాంబాబు, డిజిఎం(పర్సనల్) ఎస్ రమేష్, డిజిఎం (ఫైనాన్స్) అనురాధా, డిజిఎం(కేసిహెచ్ పి) మధన్ నాయక్, డివై.సిఎంఓ జ్యోతిర్మై, క్వాలిటీ హెచ్డి నాగరమేష్, ఇతర ఉన్నత అధికారులు, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, ఐటి మేనేజర్ సాయిల సురేశ్ , మేనేజ్మెంట్ ట్రైనీ(ఐటి) సిహెచ్. శ్రీకర్ తేజ, తదితర అధికారులు, మినిస్ట్రియల్ స్టాఫ్, పిఏ టుజిఎం రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోరాట యోధులు మద్దెల నరసయ్య



**ప్రజాపక్షం/కారేపల్లి:** చీమలపాడు ప్రాంతంలో పోడు పోరాటాలు, ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలలో పిడి యాక్ట్ని సైతం ఎదుర్కొని జైలు జీవితం అనుభవించిన గొప్ప నాయకులు సిపిఎం సీనియర్ నాయకులు మద్దెల నరసయ్య అని సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి నరేంద్ర, సీనియర్ నాయకులు మద్దెల నాగయ్య అన్నారు. పోడు భూముల పోరాట యోధుడు మద్దెల నరసయ్య 20వ వర్ధంతి సభ బాజు మల్లయ్య గూడెం శాఖ కార్యదర్శి వల్లేబోయిన కొండలరావు అధ్యక్షతన జరుగగా వారు మాట్లాడుతూ అమెరికా అధ్యక్షులు ట్రంప్ ప్రపంచంపై ఆయుధాలతో, టారిఫ్ వారు నడుపుతున్నాడని, ఇందులో భాగమే పాలిస్తే నాపై ఇజ్రాయిల్ యుద్ధం, రష్యా ఉక్రెయిన్ యుద్ధం అమెరికా ప్రోత్సాహంతో అండదండలతో జరుగుతున్నాయని ప్రపంచానికి అమెరికన్ సామ్రాజ్యవాదం పెట్టుబడి దారీ వ్యవస్థ వలన నష్టం జరుగుతుందని ఈ నష్టంలో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు సమస్త ప్రజానీకం అనుభవిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన బీసీ బిల్లుకు మోకాలడ్డి అన్యాయం చేస్తుందని విమర్శించారు. బీసీ బిల్లు పేరుతో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపని కారణంగా స్థానిక పాలన కుంటుబడి గ్రామాల అభివృద్ధి ఆగిపోయిందని అఖిలపక్షాలను కలుపుకొని బిసి బిల్లుకై కేంద్రంపై పోరాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ రేవంత్‌రెడ్డిపై ఉందన్నారు. లేని యెడల ప్రజలను సమీకరించి సిపిఎం పోరాడుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు యనమనగండ్ల రవిబాబు, గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్ బాబు, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు ధరావత్ వినోద్ కుమార్, పాటిమీద గుంపు శాఖ కార్యదర్శి సురభాక సర్వయ్య, పార్టీ సీనియర్ నాయకులు మన్నెం బ్రహ్మయ్య, రాచబంటి పుల్లయ్య, పోతురాజు, చంద్రరావు, చేరు వెంకటేశ్వర్లు, ఎస్కే చిన్న సైదులు, గోకినపల్లి భారత లక్ష్మి పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం : కోరం



**ప్రజాపక్షం/ఇల్లందు:**పేదలకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎంఎల్ఏ కోరం కనకయ్య అన్నారు. శనివారం కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేసి ఆర్థిక ఊబిలోకి నెట్టి వేసిందని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక ఆర్థిక వ్యవస్థను గాడినపెడుతూ సంక్షేమ పథకాలు అందచేస్తుందని, ఈ క్రమంలో కొంత సమయం పడుతున్నప్పటికీ ప్రతి పథకం అమలు చేస్తామని లబ్దిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పేదలు తమ ఆడ పిల్లలకు వివాహం జరిపించుకునేందుకు చేదోడు వాదోడుగా ఉండాలని కళ్యాణ లక్ష్మీ, షాదీముబాకర్ పథకాల ద్వారా లబ్దిదారులకు లక్ష పదహారు అందజేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కోట రవికుమార్, మార్కెటి ఛైర్మన్ రాంబాబు, డి ఎస్‌పి చంద్రభాను, ఇల్లందు టౌన్, మండల పార్టీ అధ్యక్షులు దొడ్డా డానియల్, పులి సైదులు, ఇల్లందు మండల మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ మున్సిపల్ ఛైర్మన్ యదలపల్లి అనసూర్య, మడుగు సాంబమూర్తి, గందె సదానంద, మండల టౌన్, ప్రధాన కార్యదర్శి అరెం కిరణ్, సుదర్శన్, రాయల్ మున్నా, కోరీ, జాఫర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఈసం లక్ష్మణ్, నాయకులు పాయం క్రిష్ణ ప్రసాద్, ప్రసన్న కుమార్ యాదవ్, తాటి బిక్షం, తాటి రాంబాబు, కల్తీ పద్మ, పాయం స్వాతి, బానోత్ శారద, పాయం లలిత, మోకాళ్ళ వెంకటమ్మ, గాలి స్వరూపా, భూక్యా రమాదేవి, మండల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆదివాసీ నాగులమ్మ జాతర



**ప్రజాపక్షం/అశ్వాపురం:** మండల పరిధిలోని గొందిగూడెం, సంద్రాల బోరు, అమెర్ద గ్రామాల్లో నాగుల చవితి సందర్భంగా ఆదివాసీల కుల దైవం అయిన నాగులమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు విచ్చేసి పూజలు నిర్వహించి, దీనిలో భాగంగా వారు నిర్వయించిన అన్నదాన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంశ పార్యపరంగా వస్తున్నా ఆదివాసీ ఆచారాలను నిలబెట్టాలని మూలాలను మరవకూడదని తెలిపారు. కనుల పండుగగా జరిగిన నాగులమ్మ జాతరను నిర్వహించిన కమిటీలను అభినందించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భూరెడ్డి వెంకట్‌రెడ్డి, శర్పుద్దిన్, ఎనిక రవి, పాయం సర్వేశ్వరరావు, చుంచు ఏకాంబ్రం, తెల్లం వీరబద్రం, కాక రాములు, పాయం భద్రమ్మ, కొమరం చిట్టెమ్మ, రావులపల్లి నరసింహారావు, శశికాంత్, గొల్లపల్లి నరేష్, విజయ్, షారుక్ పాషా, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/వైరా:** ఖమ్మంలో జరుగు సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని వైరా పట్టణంలో పలువురిని కలిసి డిసెంబర్ 26 వ తారీఖున సా యంత్రం ఖమ్మంలో లక్షల మందితో భారీ ఎత్తున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయని ఈ ఉత్సవాలను వైరా పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు విపరీతంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి యామాల గోపాలరావు, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైరా సిఐగా ఎల్లావుల వెంకటప్రసాద్

**ప్రజాపక్షం/వైరా:** వైరా సిఐగా ఎల్లావుల వెంకటప్రసాద్ రానున్నారు. ఇప్పటివరకు వైరాలో సిఐగా బాధ్యతలు నిర్వహించిన సునావత్ సాగర్ బదిలీపై కారేపల్లి వెళుతున్నారు. ఎల్లావుల వెంకటప్రసాద్ సుమారు నాలుగు సంవత్సరాల పైన ఇంటిలిజెన్స్ విభాగంలో పనిచేశారు.

# బోళ్ల గంగారావుకి సన్మానం



**ప్రజాపక్షం/వైరా:** వైరా వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన బోళ్ల గంగారావుని వైరా మున్సిపాలిటీ 2వ వార్డు తిరుపతి శ్రీను బోళ్ల గంగారావుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓర్సు నారాయణ, తురక ఆంజనేయులు, ఓర్సు గోపాల్, బండారు వెంకటేశ్వర్లు, వల్లెపు రాంబాబు, ఓర్సు శ్రీను, దేవుళ్ల శ్రీరాములు, వేముల శ్రీనివాసరావు, వల్లెపు నర్సింహారావు, వల్లెపు శ్రీను, దేవుళ్ల కృష్ణ, ఓర్సు రాజు, తమ్మిశెట్టి శ్రీను, బత్తుల నాని, హనుమాన్ బజార్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

# రీమా రోష్ని వృద్ధాశ్రమంలో పుట్టిన రోజు వేడుకలు




**ప్రజాపక్షం/అశ్వాపురం:** జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా తమ పుట్టిన రోజు వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. తన పుట్టిన రోజును దైవ సమానులైన వృద్ధుల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, శనివారం ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేసి నూతన వస్త్రాలు, స్వీట్స్ అందించారు. వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి, వృద్ధులతో కలిసి భోజనం చేశారు. తన చిన్నతనం నుండి పెద్దలన్న వృద్ధులన్న చాలా గౌరవమని వారిని చూస్తూ ఉంటే మనసు చలిస్తుందని, మానవత్వాన్ని మరిచిన కన్న బిడ్డలు తల్లిదండ్రులను అనాధలుగా వదిలిపెడుతున్నారని వారు లేనిదే మనము లేమని మనసులోని భావనాన్ని వ్యక్తపరిచారు. ఇంత మంది వృద్ధేలను చేరదీసి వారికి సకల సౌకర్యాలు అందిస్తు కష్ట సుఖాలను ఓర్చుకొని ఎంతో ఓపికతో ఆశ్రమ నిర్వహణాన్ని నడుపుతున్న వృద్ధాశ్రమ నిర్వాహకురాలని అభినందించారు. ఈరోజును తన జీవితంలో మర్చిపోలేనని అన్నారు. ఈకార్యక్రమంలో స్వర్ణాలత లెనినా ప్రభాకర్‌రావు దంపతులు మౌనిక ధనుంజయ, జైపాల్ ముఖర్జీ ఆశిష్ శ్రమ నిర్వాహకులు షహనాజ్ బేగం మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నివారణకై ఇల్లందులో సైకిల్ ర్యాలీ



**ప్రజాపక్షం/ఇల్లందు:** డ్రగ్స్ నివారణకై పోలీస్ శాఖ చేపట్టిన చైతన్య యుద్ధంలో భాగంగా విద్యార్థులతో ఇల్లందు పట్టణంలో శనివారం పోలీసులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని జగదాంబ సెంటర్ నుండి కొత్త బస్టాండ్ మీదుగా విద్యార్థులు పోలీసులు డ్రగ్స్ సేవించడం విక్రయించడం చట్ట రీత్యా నేరం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. ర్యాలీలో ఇల్లందు డిఎస్‌పి చంద్రబాను, సిఐ తాటిపాముల సురేష్, ఎస్ఐలు సూర్య, హసీనా, విద్యార్థులతో కలిసి సైకిల్ తొక్కుతూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈసందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ విద్యార్థులు యువత డ్రగ్స్ నివారణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని విజ్ఞప్తి చేశారు. యువత విద్యార్థులు డ్రగ్స్‌పై చుట్టు పక్కల ప్రజలకు అవగాహన కల్పించి డ్రగ్స్ రహిత తెలంగాణకు కృషి చేయాలని సూచించారు.

# పోడు భూముల్లో ఫారెస్ట్ అధికారుల సర్వే

**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మండలంలో గత వారం రోజులుగా మండల పరిధిలో ఉన్నటువంటి పోడు భూమి సాగు రైతుల భూములను ఫారెస్ట్ అధికారులు వివరణ స్పష్టత లేని సర్వేలు నిర్వహించి సాగు పోడు భూమి రైతులను అయోమయంలో పడేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేసీఆర్ ఇచ్చిన పట్టాలను రద్దు చేయడానికి సర్వే నిర్వహిస్తున్నారా లేదా మిగిలిన అరాకొర పోడు రైతులకు పట్టాలు ఇవ్వడానికి సర్వే నిర్వహిస్తున్నారా అనే స్పష్టతను రాష్ట్ర ప్రభుత్వం, ఫారెస్ట్ అధికారులు వివరణ ఇవ్వాలని ప్రధాన ప్రతిపక్ష హోదాలో డిమాండ్ చేస్తున్నామని అన్నారు.